# ECHO OF HIS CALL

# ప్రతిధ్వనించు పిలుపు

TELUGU

ECHO OF HIS CALL 1969-2019 GOLDEN JUBILEE

REACHING NATIONS

India's National Spiritual Newspaper


₹ 10/-

Published monthly in ENGLISH, TAMIL, MALAYALAM, TELUGU, HINDI, KANNADA, MARATHI, BENGALI, GUJARATI, ODIYA, ASSAMESE, PUNJABI, NEPALI, URDU, SINHALA & AFRIKAN

Editor : S. SAM SELVA RAJ | 16 Languages | Associate Editor: Bro. N. Mohan Babu

Vol. XXX | YEAR OF OUR LORD JESUS CHRIST, 2025 JULY | No. 08


## THE HOLY BIBLE



Please memorize this portion

కీర్తనలు 8:1-9

1. యెహోవా మా ప్రభువా, ఆకాశములలో నీ మహిమను కనుపరచువాడా, భూమియందంతట నీ నామము ఎంత ప్రభావము గలది.
2. శత్రువులను పగతీర్చుకొనువారిని మాన్పి-వేయుటకై నీ విరోధులనుబట్టి బాలుర-యొక్కయు చంటి పిల్లలయొక్కయు స్తుతుల మూలమున నీవు ఒక దుర్గమును స్థాపించి యున్నావు.
3. నీ చేతిపనియైన నీ ఆకాశములను నీవు కలుగజేసిన చంద్ర నక్షత్రములను నేను చూడగా
4. నీవు మనుష్యుని జ్ఞాపకము చేసికొనుటకు వాడే పాటివాడు? నీవు నరపుత్రుని దర్శించుటకు వాడేపాటివాడు?
5. దేవునికంటె వానిని కొంచెము తక్కువవానిగా చేసియున్నావు. మహిమా ప్రభావములతో వానికి కిరీటము ధరింపజేసి యున్నావు.
6. నీ చేతిపనులమీద వానికి అధికారమిచ్చి-యున్నావు.
7. గొఱ్ఱెలన్నిటిని, ఎడ్లనన్నిటిని అడవి మృగ-ములను ఆకాసపక్షులను సముద్ర మత్స్య-ములను
8. సముద్ర మార్గములలో సంచరించువాటి-నన్నిటిని వాని పాదముల క్రింద నీవు ఉంచి యున్నావు.
9. యెహోవా మా ప్రభువా భూమియందంతట నీ నామము ఎంత ప్రభావము గలది!

# ఫలించుటకు మీరు ఏర్పరచబడ్డారు!



YOU ARE CHOSEN TO BEAR FRUIT!

రెవరెండ్. ఏంజెలిన్ సెల్వకుమారి



మన ప్రభువు మరియు రక్షకుడైన యేసుక్రీస్తు సాటిలేని నామమున మీకు శుభములు తెలియజేయుచున్నాము!

2025వ సంవత్సరములో రెండవభాగమునందు ప్రవేశించుటకు కృపతో మమ్ములను అనుమతించినందుకు నేను దేవునికి కృతజ్ఞతలు మరియు స్తుతిని చెల్లించున్నాను!

ఈ సంవత్సరము మేము ముందుకు కొనసాగుచుండగా, నూతన సంవత్సర దినమున మనము తీసుకొన్న నిర్ణయములను ఎంతమంది ఇంకను జ్ఞాపకముంచుకొని అనుసరించుచున్నారో అను విషయమై నేను ఆశ్చర్యమునకు గురి అవుచున్నాను. మనము నిన్న తీసుకొన్న నిర్ణయములు మరియు ఎంపికల ఫలితమే మనము ఈ రోజు జీవించుచున్న జీవితము. అదే విధముగా, ఈ రోజు మనము తీసుకొను నిర్ణయములమీద ఆధారపడి మన భవిష్యత్తు ఉంటుంది, ప్రతి ఎంపిక కూడ ఫలితమును అనుభవించవలసియున్నది.

ప్రతి దినమున, మనము లెక్కలేనన్ని నిర్ణయములను ఎదుర్కొనుచుంటాము - ఏమి తినాలి, ఏమి ధరించుకోవాలి, పని చేయడానికి వెళ్లాలా, అను మొదలగునవి. మనము అనేకసార్లు గ్రహింపులేకుండ వందల సంఖ్యలో ఎంపికలను చేసుకొంటాము.

ఈ నిర్ణయముల మధ్య, నేను నిన్ను ఏర్పరచుకొన్నాను! అని చెప్పు యేసుక్రీస్తు స్వరమును వినుము.

తరువాయి భాగము 3వ పేజిలో




ప్రతిధ్వనించు పిలుపు

**క్రిస్టియన్ యూట్యూబ్ ఛానెల్!**

పాస్టర్. యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారితో కలసి ప్రార్థించు అవకాశము !

5 నిమిషముల వర్తమానము మరియు ప్రార్థన!!

ఇంగ్లీషు, హిందీ, తమిళ్ మరియు తెలుగు

ప్రతి దినము- ఉదయము 2 గంటలకు.

తమిళ్ ఆదివారపు కార్యక్రమము- ఉదయము 8 : 30 నిమిషములకు.

★ Please Subscribe and Share ★

# ECHO OF HIS CALL - (1969-2019 GOLDEN JUBILEE YEAR)

## *from your dearly beloved brother...*





### మా మిషన్ విధానము

ఆది అపొస్తలుల మరియు పూర్వీకుల బోధనలను ఎటువంటి మార్పు లేకుండ ప్రస్తుత తరమునకు మేము పూర్తి వివరణలతో బోధింపబద్ధులమైయున్నాము. ఇది అవసరమైన గడియయై ఉన్నది.


**HON. EDITOR-IN-CHIEF**
Rev. Angeline S. Kumari, M.A., M.Sc., M.Ed.

**EX MANAGING EDITOR**
Pastor Alex Samson Sam, B.Th., M.Div.

**GENERAL MANAGER**
Bro. N. Prakasam, M.A., M.Sc.(C&P), PGDHRM, MBA.

**ADMINISTRATION**
Sis. Jesy Veena Sam
Adv. K. Puratchivendan, M.Com., C.A., B.L.
Dr. P.E.R. Premchand, M.Sc., M.A., M.Ed., Ph.D.
Dr. C.G.S. Baburao, B.Tech., M.Tech. (DM), Ph.D.
Dr. Rabinder Boaz, M.S. (CMC)

**EDITORIAL BOARD**
Dr. Serena Bevin, M.A., M.Phil., B.Ed.
Sis. Sajini Cherian
Rev. Dr. K.R. Rajasekaran
Rev. Dr. William Robert, Ph.D., DD, D.Lit.



**EDITOR, PUBLISHER & PRINTER**
Pastor S. SAM SELVA RAJ
Echo of His Call Printers
10, Mohammed Abdullah 2nd Street,
Chepauk, Chennai- 600 005, India.
Phone : (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766
Cell : (+91) 98410 71852, 98412 71858 95661 31858

**E.MAIL**
sam@echoofhiscall.org
biblecor@yahoo.co.in

**WEBSITES**
www.echoofhiscall.org
www.stpaulsmatriculation.org

**YOUTUBE CHANNEL**
Echo of His Call


> యెహోవా నీకు ఆధారమగును నీ కాలు చిక్కుబడకుండునట్లు ఆయన నిన్ను కాపాడును.
>
> \- సామెతలు 3:26

క్రీస్తుయేసునందు ప్రియమైన స్నేహితులారా,

మన ప్రభువు మరియు రక్షకుడై యేసుక్రీస్తు అమూల్యమైన నామములో మీకు హృదయపూర్వకముగా శుభములు తెలియజేయుచున్నాను!

సార్వభౌమాధికారియైన దేవుని కృపచేత, చాలా ప్రత్యేకమైన జూన్ మాసము ద్వార మనము వచ్చాము. మా పరిచర్యయొక్క అనేక ప్రాంతములలో తీవ్రమైన కార్యాచరణతో నింపబడిన మాసము ఇది. ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక, సువార్త ముద్రణాయంత్రము, ప్రధాన సంఘము మరియు శాఖ సంఘములు, బైబిల్‌కోర్- బైబిల్ కరస్పాండెన్స్ కోర్సు (బేసిక్స్), వేదాంత కరస్పాండెన్స్ కోర్సు, నెహెమ్యా బైబిల్ కళాశాలలు, సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ క్రిస్టియన్ ఇంగ్లీషు హైస్కూల్, విరామ పిల్లల పరిచర్య, యౌవన పరిచర్య, వైద్య పరిచర్య, పురుషుల మరియు స్త్రీల పరిచర్యలు, మిషన్ కేంద్రములు, యూట్యూబ్ పరిచర్య, మరియు మా పరిపాలన టీమ్స్ మరియు కుటుంబముల అను అనేక కార్యక్రమములు ఉన్నాయి.

ఈ పలురకములైన విషయములలో సమర్పణ కలిగిన వందలమంది నమ్మకముగా పనిచేశారు. ప్రార్థన, వ్యూహాత్మక ప్రణాళిక మరియు పరిచర్య స్థలమునుండి ప్రజల స్పందనను తెలుకొనడానికి మా ప్రాముఖ్యమైన నాయకులు ప్రతి నెల సమావేశమవుచున్నారు. దేవుని యొక్క సమృద్ధియైన కృపకొరకై మేము ఆయనకు కృతజ్ఞులమైయున్నాము.



***Key Leaders gathered for monthly prayer in Church***

2025 జూన్ 07వ తేదిన మా సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల క్యాంపస్‌నందు, 200మందికి పైగా యౌవన స్త్రీ, పురుషులతో మా ప్రత్యేకమైన యూత్ క్యాంపును మేము నిర్వహించాము. ఇది అభిషేకముతో కూడిన శక్తివంతమైన సమయము, యౌవనులు వారి భవిష్యత్తు మరియు పిలుపు విషయమై దైవిక దర్శనమును పొందుకున్నారు. వారి జీవితములలో మేము ఇప్పటికే యథార్థమైన ఆత్మసంబంధమైన రూపాంతరమును చూచుటకు ప్రారంభించాము, ప్రాముఖ్యముగా, వారిలో వచ్చిన మార్పు వారి కుటుంబములలో అనుకూలమైన మార్పునకు స్ఫూర్తినిచ్చినది- ప్రత్యేకముగా వారి తలిదండ్రులమధ్య. తన ఆత్మ ద్వార ఈ గొప్ప కదలికను తీసుకొని వచ్చినందుకు సమస్త మహిమ దేవునికే చెల్లునుగాక!


Our Ministries: ECHO OF HIS CALL Monthly Magazines (16 languages) ◘ BIBLECOR - Postal Courses (3 languages) ◘ YouTube Ministry ◘ Online Courses ◘ Theological Correspondence Courses (2 languages) ◘ Church Planting ◘ Nehemiah Bible Colleges ◘ Gospel Printing Press ◘ Great Commission Partners ◘ St. Paul's Matriculation School ◘ Crusades ◘ Community Development





Special Youth Camp

జూన్ 20 నుండి 22వరకు కుటుంబ ఆశీర్వాద శిబిరములను చేపక్‌లోని మా ప్రధాన సంఘము మరియు సంతోషపురములోని శాఖ సంఘము అను రెండు సంఘములయందు నిర్వహించడము జరిగినందుకు మేము దేవునికి స్తుతులు చెల్లించుచున్నాము. ప్రభువు తన ఆశీర్వాదములను కృపతో కుమ్మరించాడు మరియు మేము సమృద్ధియైన ఆత్మసంబంధమైన పంట విషయమై సాక్ష్యులుగా ఉంటిమి. మీ నమ్మకమైన ప్రార్థనలను బట్టి మీకు వందనములు తెలియజేయుచున్నాము!

మా పరిచారకులందరికొరకు మరియు మేము పాలుపంపులు పొందుకొనుచున్న అనేక పరిచర్యలకొరకు మీరు నిరంతరము ప్రార్థనలు చేయాలని మేము దీనమనస్సుతో మిమ్ములను వేడుకొనుచున్నాము. అంధకారసంబంధమైన అధికారమునకు వ్యతిరేకముగా మేము ఆత్మ సంబంధమైన యుద్ధములో మేము మొదటి వరుసలో నిలిచియుండగా, మేము అనేక సవాళ్లను మరియు ఆటంకములను ఎదుర్కొనుచున్నాము. మీ ప్రార్థనలు మరియు సహకారము మాటలలో తెలియజేయలేనంత ప్రాముఖ్యమైనవి.

దేవుడు మిమ్ములను సమృద్ధిగా ఆశీర్వదించు-నుగాక.

ప్రతిధ్వనించు పిలుపు టీమ్

E.mail : sam@echoofhiscall.org

1వ పేజి తరువాయి భాగము

యోహాను 15:16 సెలవిచ్చునదేమనగా, మీరు నన్ను ఏర్పరచుకొనలేదు, అయితే నేను మిమ్మును ఏర్పరచుకొన్నాను...

ఈ వచనము స్వీయ నిర్ణయము యొక్క మన ఆధునిక ఆలోచనను సవాళు చేస్తుంది. మనము తరచుగా మన ఎంపికలలో గర్వపడుచుంటాము, ప్రత్యేకముగా మన ఆత్మసంబంధమైన నడక విషయమై. అయితే యేసుక్రీస్తు ఆ ఆలోచనను తలక్రిందులు చేయువాడైయున్నాడు. ప్రారంభమునుండి, దేవుడు తనయొద్దకు మనలను ఆకర్షించుకొనుచున్నాడు.

ప్రాచీన యూదా సాంప్రదాయములో, శిష్యులే వారి బోధకులను వెదకేవారు. అయితే యేసుక్రీస్తు ఈ నమూనాను మార్చివేశాడు-ఆయనే మనలను ఏర్పరచు-కొనువాడు.

## 1. సందర్భమును అర్థము చేసుకొనుట!

ఈ వచనము యొక్క లోతైన అర్థమును గ్రహించుటకు, యేసుక్రీస్తువారు ఏ సందర్భములో మాట్లాడాడు అనుదానిని గురించి ఆలోచించుట చాలా ప్రాముఖ్యము.ప్రతిధ్వనించు పిలుపు ప్రచురణ టీమ్

## అత్యంత ప్రాముఖ్యమైన గమనిక!




భవిష్యత్తులో ప్రతిధ్వనించు పిలుపు తపాలా పంపకములో అనివార్యమైన అంతరాయములు కలుగవచ్చును. ఎటువంటి అంతరాయము కలుగకుండ ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను నిరంతరము పొందుకొనుటకు మీరు కోరుకున్నట్లయితే, దయచేసి మీ పేరు, చిరునామా, ఈ-మెయిల్ మరియు వాట్సాప్ నంబర్ అను మొదలగువాటిని ఉత్తరము, ఈ- మెయిల్, ఫోన్ కాల్ లేక యస్ యమ్ యస్ లేక వాట్సాప్ వర్తమానము ద్వారా వెంటనే పంపించుము.

మీ సహకారము మీకు చక్కగా సేవచేయడానికి సహాయపడుతుంది!

మా చిరునామా :

ప్రతిధ్వనించు పిలుపు
10, మహమ్మద్ అబ్దుల్లా రెండవ వీధి, చేపాక్, చెన్నై- 600 005, ఇండియా
సెల్: ( + 91) 98412 71858/ 98410 71858 E.mail: sam@echoofhiscall.org

## ప్రార్థనా మనవి:



ఆగష్టు 08-10, 2025న నిర్వహించబోవుచున్న మా 3 రోజుల కుటుంబ శిబిరము కొరకు దయచేసి మీ ప్రార్థనలలో జ్ఞాపకము చేసుకొనుము.

చారిత్రాత్మకమైన అమరిక మరియు ఆ సమయములో ఆయన శిష్యులయొక్క ఉద్వేగపూరితమైన స్థితి.

## 2. చారిత్రాత్మకమైన సందర్భము!

యోహాను 15:16నందు ఉన్న మాటలను యేసుక్రీస్తువారు తన చివరి పస్కాపండుగ భోజనమునందు మాట్లాడాడు - ఇది యూదా ప్రజలకు ఎంతో ప్రాముఖ్యమైన మరియు ఐశ్వర్యముతో కూడిన సమయము, ఏలయనగా అది ఒక దేశముగా వారి గుర్తింపుగా మరియు విడుదల పొందిన సమయముగా జ్ఞాపకము చేసుకొనబడుతుంది. ఈ పవిత్ర సమావేశములో, యేసుక్రీస్తు దేవుని ప్రజలు అనగా ఏమిటో తిరిగి నిర్వచనము చెప్పాడు.

ఆయన బాడుగకు తీసుకొనిన మేడగదిలో కూర్చున్నాడు, యెరూషలేములో తన 12 మంది శిష్యులతో అక్కడ ఉన్నాడు. ఈ స్థలమునందే ఆయన ప్రభువు రాత్రి భోజనమును స్థాపించాడు. ఈ అమరికలోనే, ఆయన తన తుది బోధనలను బోధించాడు - ఆయన తుది వీడ్కోలు వర్తమానము. ఇవి సాధారణ వ్యాఖ్యలు కావు, తాను ఈ లోకమును విడిచిన తరువాత శిష్యులను కాపాడి మరియు సిద్ధపరచుటకు ఉద్దేశించబడిన ప్రాముఖ్యమైన సత్యాలు.

తన తుది గడియలలో యేసుక్రీస్తు యొక్క మాటల యొక్క అత్యవసరతను మరియు బరువును ఇది ముఖ్యాంశముగా చూపిస్తున్నది. అవి లోతైన ఉద్దేశము కలిగినవి, ప్రేమతో మరియు దైవదృష్టితో చెప్పబడ్డాయి.

## 3. శిష్యుల యొక్క ఉద్వేగపూర్వితమైన స్థితి!

శిష్యుల యొక్క మానసిక మరియు ఉద్వేగపూర్వితమైన స్థితిని ఆలోచించుము. మూడు సంవత్సరాలకు పైన వారు యేసుక్రీస్తుతో కూడ ఉండినవారు - ఆయనతో నడుస్తు, ఆయనతో భుజిస్తు, ఆయనతో కూడ పరిచర్య చేస్తు మరియు ఆయన నుండి నేర్చుకొనుచు వారు రాత్రింబగళ్లు ఆయనతో గడిపారు. అత్యంత ప్రాముఖ్యముగా, ఆయనను ఇష్టపూర్వకముగా మరియు హృదయపూర్వకముగా అనుసరించుటకు వారు సంపాదించుకున్న సమస్తమును వారు విడిచిపెట్టారు.

ప్రస్తుతము, అకస్మాత్తుగా, వారి యజమాని నుండి బాధ కలిగించే మాటలు వారు వినుచున్నారు. ఆ మాటలేమిటనగా, నేను మరణిస్తాను, మీలో ఒకడు నన్ను అప్పగిస్తాడు, మరియు మరియొకడు నన్ను ఎరుగనని చెబుతాడు. వారు అనుభవించిన అలజడిని మీరు ఊహించగలరా? వారి లోకమంతయు వారి పాదముల క్రింద వణుకుచున్నది.

దీనిని చదువుచున్న మీలో కొందరు అదే స్థలములో ఉండవచ్చును కాబోలు - మీ ప్రపంచము ఎక్కడ, మీ నిరీక్షణలు మరియు మీ నమ్మకము విప్పబడు విధముగా అగుపించవచ్చును. నేను దేనిని పట్టుకొనగలను? అని మీరు అడుగవచ్చును అది మీరే అయితే, దేవుడు మీ కొరకు ప్రత్యేక వర్తమానము కలిగియున్నాడనే సంగతిని ఎరుగుము.

కీలకమైన ఉపదేశములు తరచుగా ఊహించని క్షణములలో వస్తాయి - ప్రత్యేకముగా ప్రమాద సమయాలలో. అటువంటి సమయములోనే యేసుక్రీస్తు తన శిష్యులతో ఈ మాటలను మాట్లాడాడు. అవి ఫలింపునకు సంబంధించిన మాటలు. అయితే అటువంటి సవాలుతో కూడిన కాలమున ఎవరైనా ఫలమును ఏ విధముగా ఫలించగలడు?

ఈ ఆర్టికల్ రెండు భాగములుగా అందించబడుతుంది. ఈ నెల యోహాను సువార్త 15:16వ వచనము మొదటి భాగమును గురించి మేము మాట్లాడతాము. మనలను ఏర్పరచుకొనుటలో దేవుని ఎంపిక. వచ్చే నెల, ఆ ఎంపిక వెనుక ఉన్న ఉద్దేశమును మేము అన్వేషిస్తాము-నిరంతరము నిలుచు ఫలమును ఫలించుటకు.

## I. దైవ ఎంపిక!

### దైవ ఎంపిక నాలుగు అంశాలను కలిగియున్నది!

### (a) దేవుడు సంబంధమును ప్రారంభము చేయును!

దేవుడే సంబంధమును ప్రారంభము చేయును అని లేఖనము నిరంతరము బయలుపరచుచున్నది. అయితే నేను మిమ్మును ఏర్పరచుకున్నాను అని యేసుక్రీస్తు చెప్పాడు. ఏర్పరచుకొనుట అనే పదమునకు ఇక్కడ ఉపయోగించబడిన గ్రీకు పదము ఏమనగా ఎక్లేగోమై, దాని అర్థము ఏమనగా ఒకనికొరకు ఏర్పరచుకొనుటకు లేక తీయుట. ఇదే సత్యము ఎఫెసీ... 1:4లో ప్రతిధ్వనించబడినది. ....జగత్తు పునాది వేయబడకమునుపే దేవుడు మనలను క్రీస్తునందు ఏర్పరచుకొనెను...

మనము దేవుడిని కనుగొన్నాము అని విశ్వసించు మన మానవ ఆలోచనను ఇది సవాలు చేస్తుంది, వాస్తవమునకు, దేవుడే మనలను వెదకుచున్నాడు. తప్పిపోయిన గొర్రెను గురించిన ఉపమానమును ఆలోచించండి. తప్పిపోయిన గొర్రె వెంబడి కాపరి వెళ్లాడు. అదే విధముగా, ప్రేమగల మంచి కాపరి మిమ్ములను మరియు మమ్ములను వెదకుచు వస్తున్నాడు. వెదకి తండ్రియొద్దకు మనలను తిరిగి తీసుకొని రావడానికి.

ఈ దైవిక ఎంపిక ఏకపక్షముగా లేక అకస్మాత్తుగా జరిగినది కాదు- ఇది ఉద్దేశపూర్వకమైనది మరియు అత్యంత వ్యక్తిగతము. లోకములో ఉన్న ప్రజలందరిలో దేవుడు మిమ్ములను ఎన్నుకొన్నాడు. ఇది ఎంతటి అపురూపమైన ఆధిక్యత!

ఈ ప్రాథమిక సత్యమును మనము జ్ఞాపకము చేసుకుందాము. మన ఉనికి ఉద్దేశపూర్వకమైనది. మీరు మరియు నేను ఉద్దేశముతో సృజించబడ్డాము. మనము అకస్మాత్తుగా వచ్చిన సృష్టికాదు - మనము దేవుడు ఏర్పరచుకొన్నవారము, ప్రణాళికతో చేయబడినవారము.

### (b) అర్హత లేని కృప!

మన అర్హతలు లేక నెరవేర్చిన వాటిమీద ఆధారపడి దేవుని ఎంపిక జరుగలేదు. రోమా 9:11-12 తెలియజేయు ముఖ్యాంశములేమనగా యాకోబు మరియు ఏశావులు అనువారు వారు మేలైనను లేక కీడైనన చేయకమునుపే ఏర్పరచబడ్డారు. మనము చేయుదానిమీద లేక చేయుటలో విఫలమైనదానిని బట్టి దేవుని కృప ఎన్నుకొనబడలేదని ఇది చాలా స్పష్టముగా తెలియజేస్తుంది - అయితే అది ఉచితముగా ఇవ్వబడలేదు. ఇది కృపయొక్క స్వభావమై యున్నది. ఇది అర్హతలేని బహుమానము. పనితీరు మీద ఆధారపడిన మతమునుండి ఈ సత్యము మనలను విడిపిస్తుంది.

కాబట్టి, మీరు నిరంతరము మీ బైబిలును చదువలేదని లేక ప్రార్థించలేదని మీలో ఎవరైనా నిరాశగా భావిస్తున్నట్లయితే, నువ్వు ఒక దారి తప్పిన వ్యక్తివని ఆలోచించవద్దు. మన అర్హత మన క్రియలనుండి రాదు, అయితే దేవుని కృపచేత!

ఏది ఏమైనా, ప్రార్థన, వాక్యమును చదువుట, మరియు ఆయనతో సమయమును గడుపులో లీనమై యున్నట్లయితే ఆయనతో మనము సంబంధము కలిగియుండుటలో పెరుగుటకు మనకు సహాయము చేస్తుంది. ఆయన చిత్తమును గ్రహించుము, మరియు ఆయనను సంతోషపెట్టు జీవితమును జీవించుము. ప్రభువుతో మన జీవితము అనేది పెట్టెలను గమనించుట లేక పనితీరు లక్ష్యాలను చేరుకోవడము కాదు.

తరువాయి భాగము 6వ పేజిలో

GREAT COMMISSION PARTNERS
ECHO OF HIS CALL MINISTRIES
SINCE 1969

# యేసుక్రీస్తు యొక్క గొప్ప ఆజ్ఞను గైకొనుటలో పాలిభాగస్తులు



భరించుటకు (గలతీ 6:2), పాలుపొందుట (రోమా 12:13) మరియు ప్రజ్వలింప చేయుట (2తిమోతి 1:6)

ప్రార్థనా మనవులు

## జూన్ 19 2025 నుండి 2025 జూలై 18 వరకు

(ఈ భాగమును బయటకు తీసుకొని, దానిని మడిచి మీ పరిశుద్ధ గ్రంథములో పెట్టుకొని ఎడతెగక ప్రార్థించండి)

## ✝ వీటివిషయమై దేవుని స్తుతించుడి.....

జూలై 19. 2025-2026వ అకాడమిక్ సంవత్సరమునకు సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల మరియు నెహెమ్యా బైబిల్ కళాశాలల నూతన అడ్మిషన్ల విషయములో దేవుని ఆశీర్వాదములను బట్టి.

జూలై 20. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబములందరిపై ఆయన అనుగ్రహమును బట్టి.

జూలై 21. మా సంఘములలో సేవచేయుచున్న పాస్టర్లు మరియు వాలంటీర్లను బట్టి

జూలై 22. యౌవనుల మరియు కిడ్‌కేర్ పరిచర్య కొరకు మా గ్లోబల్ విజన్‌పై దేవుని ఆశీర్వాదములనుబట్టి

జూలై 23. మా ప్రధాన సంఘమునకు నూతన విశ్వాసులను చేర్చినందుకు

జూలై 24. సువార్త వినని ప్రజలకు సువార్తను వినిపింపజేయుటలో మమ్ములను బలపరచినందుకు.

జూలై 25. మా మిషన్ పనివారి కదలని సమర్పణను బట్టి

జూలై 26. మన దేశములమీద దేవుని కాపుదలను బట్టి

జూలై 27. నూతనముగా రక్షింపబడినవారిని అభిషేకించుట మరియు మా సంఘ సహవాసములోనికి వారిని తీసుకొని వచ్చుట.

జూలై 28. మా రాష్ట్ర-కోర్డినేటర్ల ఐక్యత మరియు నాయకత్వము మరియు వారి సహవాసములనుబట్టి

జూలై 29. మా నమ్మకమైన సహకారుల యొక్క నిరంతర ప్రార్థనలు మరియు ఔదార్యముతో కూడిన సహకారమును బట్టి

జూలై 30. మా ప్రార్థన బాగస్వాములు, సబ్‌స్క్రైబింగ్ భాగస్వాములు, విశ్వాస భాగస్వాములు, జీవిత భాగస్వాములు, మరియు సువార్త భాగస్వాములు మరియు వారి కుటుంబములమీద దేవుని కనికరమును బట్టి

జూలై 31. మా సువార్త ముద్రణా యంత్రము యొక్క నిరంతర కార్యక్రమము మరియు దాని యొక్క ప్రభావవంతమైన పనివారిని బట్టి

ఆగష్టు 01. సెయింట్ పాల్స్ మెట్రిక్యులేషన్ పాఠశాల (గ్రామ ఉన్నత పాఠ-శాల)కు సమర్పణ కలిగిన మరియు శిక్షితులైన ఉపాధ్యాయులను నియమించుటను బట్టి

ఆగష్టు 02. పాస్టర్ యస్. శ్యామ్ సెల్వరాజ్ మరియు ఆయన కుటుంబముమీద సమృద్ధి ఆశీర్వాదములను బట్టి

ఆగష్టు 03. 1969వ సంవత్సరమునుండి మాసపత్రిక పరిచర్య విషయములో మా సమర్పణ విషయములో దేవుని నిరంతర ఆశీర్వాదములను బట్టి ప్రార్థించు విషయాలు

## ✝ వీటి కొరకు ప్రార్థించుము.....

ఆగష్టు 04. సువార్తతో సువార్త వినని స్థలములను చేరుటలో కావలసిన కృప విషయములో

ఆగష్టు 05. అన్ని విశ్వాసముల మధ్య ఐక్యత మరియు సమాధానము కొరకు

ఆగష్టు 06. ప్రపంచమంతట సమాధానము నిలిచియుండునట్లు

ఆగష్టు 07. స్త్రీలు మరియు పిల్లలకు వ్యతిరేకముగా ఉన్న హింస నివారించబడునట్లు

ఆగష్టు 08. మా ఉపసంపాదకులు మరియు వారి కుటుంబముల కొరకు మంచి ఆరోగ్యము మరియు బలము కొరకు

ఆగష్టు 09. అన్ని దేశాల మధ్య యథార్థత మరియు నీతి ఉండులాగున

ఆగష్టు 10. ప్రతిధ్వనించు పిలుపు ఈ రోజు 57వ సంవత్సరములో ప్రవేశింపబోవుచున్నందుకు దేవుడు దానిని నిరంతరము నడిపించునట్లు

ఆగష్టు 11. మా సీనియర్ పాస్టర్, రెవ. యస్. శ్యామ్ సెల్వ రాజ్ యొక్క ప్రణాళికలపై దేవుని ఆశీర్వాదముల కొరకు

ఆగష్టు 12. అన్ని దేశాలలోని ప్రణాళిక మరియు అభివృద్ధి అను ప్రాంతములలో ఐక్యత మరియు సంపూర్ణమైన అభివృద్ధి కొరకు

ఆగష్టు 13. ప్రపంచములోని ప్రజలందరి అక్కఱలకొరకు

ఆగష్టు 14. ప్రపంచ ఆర్థిక మాంద్యము నిలిపివేయబడునట్లు

ఆగష్టు 15. విరామ బైబిల్ పాఠశాల సమయమున యేసుక్రీస్తు ప్రేమచేత తాకబడిన పిల్లలు ప్రభువునందు ఎదిగి సంఘమునకు హాజరగునట్లు

ఆగష్టు 16. మిషనరీలు మరియు దేవుని సేవకులకు వ్యతిరేకముగా ఉన్న హింస ముగింపునకు వచ్చునట్లు

ఆగష్టు 17. కుటుంబములను విడగొట్టు ఉద్ధేశము కలిగిన సాతాను కార్యములు నాశనము చేయబడునట్లు

ఆగష్టు 18. దేవుని పిల్లలమీద ఆత్మ సంబంధమైన మరియు ఈ లోక సంబంధమైన ఆశీర్వాదముల కొరకు

4వ పేజి తరువాయి భాగము...

ఇది విశ్వాసముతో జీవించుటను గురించి-అర్హతలేని ఆయన కృపయందు విశ్వాసము.

ఇందుకోసమే యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చాడు. ఆయన సిలువలో మరణించాడు, సమాధి-చేయబడ్డాడు మరియు మూడవ దినమున తిరిగి లేవబడ్డాడు. ఆయన భయంకరమైన మరియు సార్వభౌమాధికారము కలిగిన దేవుడు. మనము ఏమైయున్నామో అను దానిని బట్టి కాదు ఇది - అయితే ఆయన ఏమైయున్నాడో అను దానిని బట్టి.

## (c) ప్రేమతో ఏర్పరచుకున్నాడు!

మూడవది, దేవుడు ఏర్పరచుకొనుట వెనుక ఉన్న ఉద్ధేశము ఏమిటనగా ప్రేమ. ద్వితియోపదేశ-కాండము 7:7-8 బయలుపరచునదేమనగా, మీరు సర్వజనముల కంటె విస్తారజనమని, ఆకట్టుకొనువారని యెహోవా మిమ్మును ప్రేమించి మిమ్మును ఏర్పరచు-కొనలేదు. అయితే ఆయన మిమ్ములను ప్రేమించాడు కాబట్టే ఆయన మిమ్ములను ఏర్పరచుకున్నాడు. ఆయన ఏర్పరచుకొనుట అనేది ఆయన ప్రేమించే స్వభావము నుండియే ప్రారంభమయినది, మన యోగ్యతమీద ఆధారపడికాదు.

దేవుడు మనలను ప్రేమించుచున్నాడు-మన గతముతో సంబంధము లేకుండ. దేవుని ప్రేమనుండి మనలను ఏదియు వేరుచేయలేదు. మీరు ఆయన ప్రేమను ఎప్పటికిని అనుభవించకపోయినట్లయితే, లేక మీరు అనుభవించుచున్నప్పటికి ఆయన సిలువను మోయుటకు వెనుకంజ వేయుచున్నట్లయితే, ఈ వర్తమానము మీకే. సమూహము చిన్నదిగా కనిపించిన లేక గుర్తింపులేనిదిగా కనిపించిన దీనితో సంబంధ-ములేకుండ దేవుడు ఎవరిద్వారానైనా పనిచేయగలడు-ఇక్కడ ప్రాముఖ్యమైన విషయము ఏమనగా వారు దేవుడిని ప్రేమించుట.

## (d) వ్యక్తిగత ఎంపిక!

దేవుని ఎంపిక అనునది లోతైన వ్యక్తిగత-మునకు సంబంధించినది. యెషయా 43:1 సెలవిచ్చు-నదేమనగా... నేను పేరు పెట్టి నిన్ను పిలిచియున్నాను నీవు నా సొత్తు. యేసుక్రీస్తు తన శిష్యులలోని ప్రతి ఒక్కరిని వ్యక్తిగతముగా, వారి లక్షణములను, బలముల-ను మరియు బలహీనతలను గురించి సంపూర్ణ అవగాహన కలిగి ఎన్నుకున్నాడు.

దేవుని పిలుపు యొక్క ఈ వ్యక్తిగత అంశము మనకు ఓదార్పు మరియు గుర్తింపును తీసుకొనివస్తుంది. మనము అకస్మాత్తుగా ఎన్నుకొనబడినవారముకాము-మనము వ్యక్తిగతముగా ఏర్పరచబడినవారము, ఎరిగినవారము మరియు దేవునిచేత ప్రేమించబడిన-వారము.

(నాతో కలసి చెప్పండి):

నేను అకస్మాత్తుగా ఏర్పరచబడలేదు- నేను దేవునిచేత ప్రత్యేకముగా ఏర్పరచబడిన వ్యక్తిని. ప్రాముఖ్యతలేనివాడిని కాను అయితే ఉత్తమమైనవాడను.

1 పేతురు 2:9నందు, మనము ఈ విదముగా చదువుదుము:

అయితే మీరు చీకటిలో నుండి ఆశ్చర్యకర-మైన తన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురముచేయు నిమిత్తము, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహ-మును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునై-యున్నారు.

మనము ఏర్పరచబడిన వంశమని దేవుడు స్థిరపరచుచున్నాడు. జ్ఞాపకముంచుకొనుము, మేము కేవలము ఏర్పరచబడినవారము కాదు - మేమ దేవుని యొక్క వ్యక్తిగత, ఉద్దేశపూర్వకమైన ఎంపికయై ఉన్నాము.


కూరగాయల మార్కెట్ దగ్గర మనము ఏ విధముగా కొనుగోలు చేస్తామో ఆలోచిద్దాము. మనము అన్నిటిని అకస్మాత్తుగా తీసుకొనము. ఏదైతే ఉత్తమమైనదో మరియు అత్యంత కోరదగినదో దానిని మాత్రమే తీసుకుంటాము. అదే విధముగా, దేవుడు ఉద్దేశపూర్వకముగా మరియు ప్రేమతో మనలను ఏర్పరచుకున్నాడు - తన సొత్తుగా ఉండటానికి. రాజుల రాజు మరియు విశ్వానికి ప్రభువు తాను ఏర్పరచుకొన్న వంశములో భాగముగా ఉండుటకు ఏర్పరచుకున్నాడు అని తెలుసుకొనుట అనునది ఎంతటి అపురూపమైన ఆధిక్యత మరియు సంతోషము!

## II. దేవుడు ఏర్పరచుకొనుటలో మాదిరి!

లేఖనమంతట, దేవుడు ఏర్పరచుకొనుటలో స్థిరమైన మాదిరిని మనము చూస్తాము. ఆయన తరచుగా అవకాశములేని అభ్యర్థులను ఏర్పరచుకుంటాడు. ఆయన ఏర్పరచుకోవడము అనేది ఊహించలేనిది, నిరాడంబరమైనది మరియు షరతులులేనిది.

## (a) అబ్రహాము!

ఆదికాండము 12:1-3 నందు, దేవుడు కల్దీయుల ప్రదేశమైన ఊరు అను స్థలమును విడచి నేను చూపించు దేశమునకు వెళ్లుమని దేవుడు అబ్రాహామును పిలిచాడు - విశ్వాసముతో కూడిన ప్రయాణము. అబ్రాహాము 75 సంవత్సరముల వయస్సుగలవాడు మరియు పిల్లలు లేనివాడు, అయినప్పటికి అనేక జనములకు తండ్రి అవుతాడని దేవుడు వాగ్దానము చేశాడు.



***Abraham lied about his wife Sarah***

అతడు పొరపాట్లు లేనటువంటి వాడా? ఖచ్చితముగా కాదు. అతడు తన భార్యయైన శారా గురించి అబద్ధమాడాడు, ఏలయనగా రాజైన అబీమెలెకు నుండి తనను తాను కాపాడుకోవడానికి తన చెల్లి అని పిలువడము ద్వార (ఆదికాండము 20).

తరువాయి భాగము 8వ పేజిలో

NEHEMIAH BIBLE COLLEGES,
Chepauk & Santhoshapuram, Velachery Chennai.
Qualification : 10th Standard & above
ECHO OF HIS CALL 1969-2019 REACHING NATIONS
Rush for admission! Medium :Tamil (Part Time)
Hindi (Residential) (Sponsorship Available)
Diploma in Theology
Recognised by International Christian Leaders & Senior Pastors for the past 55 years
Contact : The Chairman, Nehemiah Bible College.
10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA.
Phone : (+91-44) 2852 8282, Cell : (+91) 98410 71852 / 95661 31858
E.mail : sam@echoofhiscall.org / Website : www.echoofhiscall.org

## MAIN CHURCH PROGRAMMES

1. Prayer Service : 24 hours
2. **ECHO OF HIS CALL** - Monthly Magazines :English, Tamil, Malayalam, Telugu, Hindi, Kannada, Marathi, Gujarati, Bengali, Odiya, Nepali, Assamese, Punjabi, Urdu, Sinhala & Afrikan.
3. **BIBLECOR** - Basic Bible Courses (English, Tamil & Hindi)
4. Theological Correspondence Courses: English & Tamil
5. Nehemiah Bible Colleges (Chepauk, Santhoshapuram & Velachery)
6. Great Commission Partners (Network of Pastors)
7. Training Programmes – Seminars & Retreats
8. Crusades
9. Literature Distribution and Follow Up
10. Gospel Printing Press - Publications
11. St. Paul's Matriculation School - Village English High School
12. Sunday Schools (Chepauk) : 10.30 a.m. Sunday & (Velachery, Balaji Nagar & Santhoshapuram) 3.00 p.m. Sunday
13. **Early Morning Service : 5.30 a.m. Sunday**
14. **Preliminy Service : 8.00 a.m. Sunday**
15. **Tamil Service : 8.30 a.m. Sunday**
16. **Youth Meeting : 11.00 a.m. Sunday**
17. **Fellowship Lunch : 1.00 p.m. Sunday**
18. **Telugu Service : 4.00 p.m. Sunday**
19. **Hindi Service : 5.00 p.m. Sunday**
20. **Tamil & English Service : 6.00 p.m. Sunday**
21. Feedback Time : 7.30 p.m. Sunday
22. Women's Prayer : 5.30 p.m. Wednesday
23. Men's Prayer : 7.30 p.m. Friday
24. Discipleship Meeting : 6.00 p.m. Saturday
25. House Meetings : 6.30 p.m. Tuesday & Thursday
26. Special Holy Communion : 6.00 a.m. $1^{st}$ day of each month
27. Ministers' Meeting : 6.00 p.m. First Saturday
28. Parents' Prayer : 4.00 p.m. First Sunday
29. Night Prayer : 9.30 p.m. Third Friday
30. Fasting Prayer : 9:30 a.m. Second Saturday
31. Holy Communion : Second Sunday Services
32. Youth / Kid Prayer : 10.00 p.m. daily (over phone)
33. Staff Devotion : 9.00 a.m. daily
34. Office : 9.00 a.m. to 9.00 p.m. (except Sundays)

## ప్రతిధ్వనించు పిలుపు యొక్క పోస్టల్ కోర్సులు

**భారతదేశములో ఉన్న అభ్యర్థులకు మాత్రమే**

### 1. బైబిల్ కోర్

నూతనక్రైస్తవులకు మరియు క్రైస్తవేతరులకు పరిశుద్ధగ్రంథ సత్యములు అనే ప్రాథమిక సత్యములు అను దానిమీద మేము పోస్టల్ కోర్సును సమర్పించుచున్నాము. ఇంగ్లీషులో-57 పేజీలు, హిందీ-76 పేజీలు మరియు తమిళములో 96 పేజీలు కలవు. మీ కొరకు నూతన జీవము అనే టైటిల్ కలిగిన కోర్సు పుస్తకమును మీరు పొందుకుందురు. ఈ కోర్సు పూర్తయిన తరువాత, మీకు సర్టిఫికెట్ ఇవ్వబడుతుంది. ఖచ్చితమైన ఫీజు అంటు ఏమి లేదు. మీరు ఆశీర్వదించబడుదురు!

### 2. వేదాంత దూరవిద్య

అడ్వాన్స్డ్ దూర విద్య వేదాంత కరస్పాండెన్స్ కోర్సుగా పిలువబడి అందుబాటులో ఉన్నది. ఇది ఇంగ్లీషులో -537 పేజీలు మరియు తమిళములో -652 పేజీలు కలిగియున్నది. ఈ కోర్సు పాస్టర్లకు, సువార్తికులకు, క్రైస్తవ నాయకులకు మరియు సామాన్య ప్రజలకు అనగా దేవుని పరిచర్య చేయుటకు ఎవరైతే ఆశకలిగియున్నారో వారికి అందుబాటులో ఉన్నది! ఈ కోర్సునకుగాను 1,000 రూపాయలు తీసుకొనబడును. 149 అధ్యాయములతో 7 పుస్తకములు సరఫరా చేయబడతాయి. సర్టిఫికెట్ ఇన్ మినిస్ట్రీ అవార్డుగా ఇవ్వబడుతుంది. దేవుడు మిమ్ములను ఆశీర్వదించునుగాక!

మరిన్ని వివరములకు, మాకు వ్రాయండి.

**The Chairman, Nehemiah Bible College,**
Echo of His Call, Post Box 2957
CHEPAUK, CHENNAI - 600 005.
Ph.: (044) 2852 8282, 2852 9293, 2854 7766,
Cell : 98410 71852, 95661 31858
E.mail : biblecor@yahoo.co.in

## ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రికను ఉచితముగా పొందు ఒక మంచి అవకాశము

మీ స్నేహితులు మరియు బంధువుల చిరునామాలను మీరు మాకు పోస్టు, ఉత్తరము, ఈ- మెయిల్, వాట్సాప్ లేక ఫోన్ ద్వార పంపగలిగినట్లయితే, మేము వారికి ఉచితముగా ప్రతినెల ప్రతిధ్వనించు పిలుపు మాస పత్రికను పంపిస్తాము.

## పన్ను మినహాయింపు

పేద మరియు అనాద పిల్లలకు ఉచిత విద్యనందించుటకు, విధవరాండ్రకు, ఎటువంటి ఆధారంలేని అనేకమందికి ఆహారము, దుస్తులు మరియు నివాసంవంటి కనీస వసతులను అందించుచున్న మా ప్రేమపూర్వక పరిచర్యలో మీరును పాలుపంచుకోవచ్చు. ఈ పనిలో మాకు సహాయపడుటకుగాను మాకు విరాళాలు పంపదలచిన వ్యక్తి లేక సంస్థకు 80జి ఆదాయపు పన్ను చట్టంక్రింద పన్నుమినహాయింపు లభిస్తుంది. మీరు పంపిన విరాళాలకు అధికారిక రశీదు అందజేయబడుతుంది. "ECHO OF HIS CALL EDUCATIONAL TRUST" అను పేరుతో డి.డి. లేదా చెక్కును పంపగలరు.

| | | |
|---|---|---|
| Account Name | : | ECHO OF HIS CALL EDUCATIONAL TRUST |
| Account Number | : | 1023 2923 805 |
| Bank Name | : | STATE BANK OF INDIA |
| Branch | : | TRIPLICANE, CHENNAI - 600 005 |
| IFSC Code | : | SBIN 0000249 |
| SWIFT Code | : | SBI NIN BB 455 |



# దీన స్థితి నుండి ఉన్నత స్థితిలోనికి
# PIT TO PALACE

**(పాస్టర్ యస్. శ్యామ్ సెల్వ రాజ్ గారి జీవిత అనుభవములు)**

**చదువువాడు గ్రహించును గాక (మత్తయి 24:15)**

## భయంకరమైన దేవుని హస్తములలో ఆశ్చర్యకరమైన పరిచారకులు!

అనేకులైన సువార్త పరిచారకుల జీవిత చరిత్రను మనము తిరిగి చూస్తే, మన తండ్రియైన దేవుడు అన్ని పరిస్థితులలో తన సేవకుల యొక్క అక్కఱలన్నిటిని తీర్చుటలో మరియు జాగ్రత్త తీసుకోవడములో నమ్మదగినవాడుగా ఉన్నాడు. ఆయన యొక్క సేవకులందరు అక్కఱ లేకుండ ఉండకపోవచ్చును అయితే వారు సఫలులు అగుటలో ఆయన నమ్మదగినవాడు. ఆయన వారిని ఆదరణలేకుండ విడిచిపెట్టినవాడు కాడు.

1982వ సంవత్సర కాలమున, చెన్నై దగ్గర ఉన్న ఒక గ్రామములో సువార్త ప్రకటించుటకు ఆహ్వానించబడ్డాను. కార్యక్రమము ఒకరోజంత. నేను ఒక రైలులో అక్కడికి ప్రయాణము చేయవలసియుండేది. నాతోటి పనివారిలో కొందరు ప్రాథమిక ఏర్పాట్లను చూచుటకు ముందటి దినముననే అక్కడికి వెళ్లారు. ఆ ప్రత్యేకమైన దినమున ఉదయముననే ఆ కార్యక్రమమునకు నేను సిద్ధపడి, ఎంతగానో ప్రార్థించి రైల్వే స్టేషన్‌కు వెళ్ళాను. శ్రద్ధతో ప్రయత్నములు చేసినప్పటికి, నా ప్రయాణమునకు కావలసిన ధనమును నేను ఏర్పాటుచేసుకోలేక పోయాను. రైలు టికెట్టు కొనుక్కోవడానికి కావలసిన ధనము నా దగ్గర లేకుండ ఉండేది.

నేను రైల్వే స్టేషన్ సమీపించినప్పుడు, అక్కడ టికెట్ తీసుకొని రైలులో ప్రయాణించుటలో ఒక పెద్ద వరుస నిలువబడియుండిరి. గ్రామములోని కార్యక్రమమునకు నా అవసరత ఎంతగానో ఉండెను కాబట్టి, నేను అక్కడికి వెళ్లుట కంటే మరొక మార్గము లేకుండ ఉండేది. కాబట్టి నేను కూడ ఆవరుసలో ప్రయాణమునకు కావలసిన ధనము ఉన్నట్లు ఇతరులవలె రైలు టికెట్టు కొరకు నిలువబడ్డాను, నా ఆత్మయందు, దేవుడు ఒక ఆశ్చర్యకార్యమును చేయాలని నేను విశ్వసించాను.

వరుస కొంచెము కొంచెము కదలుచుండెను. నా ముందు నిలుచున్న ప్రజలు వారి పర్సులను ఆసక్తితో తెరచి కరెన్సీ నోట్లను ఇచ్చి రైలు టికెట్టు తీసుకొని బ్యాలెన్సు తీసుకొనుచు ఉండిరి. అయితే, సాధారణ దేవుని సేవకుడనైన నేను ఎటువంటి ధనమును నా పర్సులో లేకుంటిని, టికెట్టు తీసుకొనవలసిన సమయము వచ్చినప్పుడు ఏ విధముగా ధనమును చెల్లించి టికెట్టు తీసుకోవలయునో ఎరుగని స్థితిలో ఉంటిని. నా గుండె వేగముగా కొట్టుకొనుచుండెను.

తుదకు, ధనమును చెల్లించి టికెట్టును తీసుకొనుటకు నా సమయము వచ్చినది. ఏమి చేయాలో నాకు తెలియలేదు. టికెట్టు కౌంటర్‌లోని వ్యక్తి, నీవు ఎక్కడికి వెళ్లాలి అని అడిగాడు? నేను ఫలానా స్థలమునకు వెళ్లాలని నా నోరు తెరచి చెప్పినప్పుడు, వెంటనే నా వెనుక నుండి కౌంటర్‌నందు ఉన్న క్లర్కుతో ఒక వ్యక్తి ఈ విధముగా చెప్పడము నేను విన్నాను, అయ్యా, ఆ వ్యక్తినుండి ధనమును తీసుకొనవద్దు, నేను కూడ అతనితో ప్రయాణము చేయుచున్నాను. అతని టికెట్టునకు కూడ నేనే ధనమును చెల్లిస్తాను, దయచేసి అతని నుండి ధనమును తీసుకొనవద్దు..... టికెట్ కౌంటర్ నందు ఉన్న వ్యక్తి ధనమును చెల్లించవద్దని చెప్పాడు, ఏలయనగా అలా చెప్పిన వ్యక్తి అతని స్నేహితుడైయుండెను!

నా గుండె ముక్కలుగా అయిపోయినది. నన్ను నేను నియంత్రించుకొనలేకపోయాను. నేను సేవించుచున్న నా యజమాని ఆయన చిన్న సేవకుడనైన నా పట్ల ఎంతటి శ్రద్ధ కలిగియున్నాడో గ్రహించి ఆ స్థలమును విడిచి చిన్న పిల్లవాడివలె ఏడ్చాను. తరువాత ఆ సహోదరుడు నా కొరకు కూడ ధనమును చెల్లించి టికెట్టును తీసుకున్నాడు. మేము కలసి ప్రయాణము చేశాము మరియు నేను నా సంకట స్థితిని మరియు ప్రభువు ఆ రోజు ఏ విధముగా జోక్యము చేసుకున్నాడో అతనితో పంచుకున్నాను. అతడు కూడ కన్నీళ్ళు విడిచి దేవునికి స్తుతులు చెల్లించాడు. దేవుడు ఆ దిన కార్యమును ఎంతగానో ఆశీర్వదించాడు1

ప్రియమైన చదువరి, మీ అక్కఱలన్నిటిలో ప్రభువైన యేసుక్రీస్తు మీకు చాలినంతవాడు. ఆయన మిమ్ములను తన పనికి పిలిచినట్లయితే, వెనుకంజ వేయవద్దు మరియు ఆలస్యము చేయవద్దు.

ఆయన మిమ్ములను ఆదరించకుండ విడిచిపెట్టడు... యోహాను 14:18.

************

6వ పేజి తరువాయి భాగము...

అతడు హాగరును తీసుకొన్నాడు మరియు తరువాత ఆమెను మరియు ఆమె కుమారుడిని విడిచిపెట్టాడు. అయినప్పటికి దేవుడు తన ఎంపిక విషయములో నమ్మకముగా నిలిచాడు.

మీరు ఎవరైనా కావచ్చును అయితే దేవుడు నమ్మదగినవాడు.

## (b) మోషే

మోషే తన ఆత్మ విశ్వాసమును మరియు కోరికను కోల్పోయినప్పుడు దేవుడు అతనిని పిలిచాడు. తాను సామర్థ్యము కలిగిన నాయకుడనని తనను తాను ఎంతమాత్రము ఎంచుకొనలేదు. గొఱ్ఱెల కాపరిగా తృప్తిగా జీవిస్తున్నాడు, అటువంటి సమయములో మోషే దేవుడిని మండుచున్న పొదలో ఎదుర్కొని సాకుల వెంబడి సాకులు చెప్పుచు జవాబును ఇచ్చాడు

మనలో ఎంతమంది ఇదే విధముగా చేయుచున్నారు - మన జీవితములలో దేవుని ఉద్దేశమును కౌగలించుకోకుండ క్షమించదగని తప్పులు చేయుచున్నారు?

మోషే తన పట్ల తాను కలిగియున్న అవగాహన మరియు దేవుడు అతని పట్ల కలిగియున్న అవగాహన పట్ల ఉన్న స్పష్టమైన తేడాను గమనించుము:

నిర్గమకాండము 3:11 .... ఫరో యొద్దకు వెళ్లుటకును, ఇశ్రాయేలీయులను ఐగుప్తులోనుండి తోడుకొని పోవుటకును ఎంతటివాడను?

నిర్గమకాండము 4:1 ....వారు నన్ను నమ్మరు నా మాట వినరు?....

నిర్గమకాండము 4:10 ....నేను మాట నేర్పరిని కాను....

నిర్గమకాండము 4:13 అందుకతడు అయ్యో ప్రభువా, నీవు పంప తలంచిన వానినే పంపుమనగా. ఇది మోషే తనను గురించి ఎటువంటి ఆలోచన కలిగియున్నాడో, - వెనుకంజ వేయుచున్నాడో, అభద్రతా భావముగా ఉన్నాడో మరియు అయోగ్యుడుగా ఉన్నాడో ప్రతిబింబింపజేస్తుంది.

అయితే ప్రస్తుతము దేవుని ఆలోచనను గమనించుము.

నిర్గమకాండము 3:10 కాగా రమ్ము, నిన్ను ఫరోయొద్దకు పంపెదను, ఇశ్రాయేలీయులైన నా ప్రజలను నీవు ఐగుప్తులోనుండి తోడుకొని పోవలెననెను.

దేవుడు మోషేను ఒక రక్షకుడిగా, నాయకుడిగా, కాపాడువాడిగా, తన ప్రజలను విడిపించువాడిగా చూచాడు. మోషే తనను గురించి సందేహముతో ఉన్నప్పుడు, దేవుడు ఒక బాధ్యతను అతనికి అప్పగించాడు. దీనిని చదువుచున్న మీలో కొందరు ఇటువంటి ఆలోచనలు కలిగియుండవచ్చును కాబోలు అయితే దేవుడు మీతో మాట్లాడుచున్నాడు. దేవుని ఆలోచన ప్రకారముగా మీ గురించి మీరు ఆలోచించుటకు ప్రారంభము చేయవలసిన సమయము ఇది.

దేవుడిని పరిమితికి గురిచేయవద్దు. దేవుడు మోషేను పిలిచినప్పుడు అతడు 80 సంవత్సరముల వయస్సు గలవాడు. దేవుని సమయము చాలా అరుదుగా మానవ ఆలోచనలతో కలుస్తుంది. మోషే గ్రహించిన బలహీనతలే దేవుడు తన శక్తిని ప్రదర్శించుటకు ఆధారముగా ఉండెను. ముఖ్యమైన సూత్రము ఏమనగా మనలను మనము అప్పగించుకోవడము - ఆయన పాదముల క్రింద సమస్తమును ఉంచుట.

## (c) లీ డేవిడ్!



*God chose David for his heart*

దావీదు ప్రసిద్ధిగాంచిన కుటుంబమునుండి రాలేదు. అతడు పేరుగాంచిన నేపధ్యము కలిగినవాడు కాడు మరియు తన కుటుంబము వారిచేతనే తిరస్కరించబడినవాడు. అభిషేకించబడినప్పటికీ, అతడు నిర్లక్ష్యమునకు గురియైన చిన్న కుమారుడు, తరచుగా మరువబడినవాడు - అయినప్పటికి అతడు ఇశ్రాయేలీయుల గొప్ప రాజైయున్నాడు.

దేవుడు దావీదును అతని స్థాయి లేక స్వరూపమును చూచి ఏర్పరచుకొనలేదు, అయితే అతని హృదయమును చూచి ఆయన ఏర్పరచుకున్నాడు. (1 సమూయేలు 16:7).

దావీదు ఎంతగానో పాపము చేసినప్పుడు, దేవుడు అతని కుమారుడిని మొత్తి శిక్షించినప్పటికి, ఆయన ఇంకను కనికరమును విస్తరింపజేసి దావీదు మారుమనస్సును పొందినప్పుడు నమ్మకముగా నిలిచినవాడు. దేవుడు తన ప్రేమను తిరిగి తీసుకొనలేదు. ఆయన దావీదును ఏర్పరచుకున్నాడు!

## (d) శిష్యులు!

12 మంది శిష్యులు వేరు వేరు మరియు తరచు ఆకర్షితమైన నేపధ్యములనుండి వచ్చినవారు కారు - మత్తయి, ఒక సుంకరి, సీమోను, జెలోతే, అనేకులైన పామరులైన జాలరులు. వీరు సామాన్యులు, పొరపాట్లు కలిగి అనేకసార్లు పడిపోయినవారు, ఈ విషయాన్ని సువార్తలు తెలియజేస్తున్నాయి.

అయినప్పటికి, యేసుక్రీస్తు తన పిలుపును ఎప్పటికి వెనుకకు తీసుకొనలేదు. అపొస్తలుల కార్యములలో, పెంతెకొస్తు తరువాత పెనుమార్పు వారిలో వచ్చిన విషయమునకు మనము సాక్ష్యులము, దేవుడు తన శక్తిని ప్రతిదినము ప్రజల ద్వార తన పని ద్వార బయలుపరచాడు.

ప్రియమైన స్నేహితులారా,

మన అర్హతలను బట్టి మనము ఏర్పరచబడలేదు, అయితే దేవుని సార్వభౌమాధికార చిత్తమును బట్టి మరియు ఎడతెగని ప్రేమను బట్టి ఏర్పరచబడ్డాము. మానవ తర్కమునకు మించినవి ఆయన ఎంపికలు.

తన బలమును ప్రదర్శించుటకు ఆయన బలహీనులను ఏర్పరచుకుంటాడు. జ్ఞానులను సిగ్గుపరచుటకు ఆయన బుద్ధిహీనులను ఏర్పరచుకుంటాడు. లేనివాటిని ఉన్నట్లు పిలుచు దేవుడు. మనము అడుగువాటన్నిటికంటెను ఊహించువాటన్నిటి కంటెను అధికముగా చేయగలవాడు.

అది మన దేవుని యొక్క శక్తియై యున్నది.

ఆయన తన మహిమకొరకు ఎవరినైనా ఉపయోగించుకొనగలడు - ఆయన ఎంపికలు ఉద్దేశపూర్వకమైనవి!

జ్ఞాపకముంచుకొనుము. మీరు దేవునిచేత ఎన్నుకొనబడినవారు.

జాగ్రత్తగా ఎంపికచేయబడ్డాము. తన ఉద్దేశము కొరకు ఉద్దేశపూర్వకముగా ఏర్పరచబడ్డాము- ఫలము ఫలించుట. ఫలము ఫలించు జీవితము జీవించాలని దేవుడు ఎదురుచూచుచున్నాడు.

ఆయన మహిమ కొరకు ఫలములు ఫలించు జీవితము జీవించుటకు దేవుడు మనలో ప్రతి ఒక్కరిని బలపరచాలని నేను ప్రార్థించుచున్నాను, ఏలయనగా ఆయన మరల వచ్చినప్పుడు, ఆయన మనలో ఫలమును ఎదురుచూస్తాడు.

**********

క్రైస్తవ కార్యాలయము కొరకు అత్యవసరముగా కావలసినది

**1. కంప్యూటర్ ఆపరేటర్లు**

**2. ప్రింటింగ్ ఆపరేటర్లు**

Contact : (+91) 98412 71858, E.mail : sam@echoofhiscall.org

### గమనిక

మా మొబైల్ నంబర్లను మీ మొబైల్ నందు సేవ్ చేసుకొనుము (+91) 98410 71858, (+91) 98412 71858

- సంపాదకుడు

"Egmore RMS Patrika Channel" RNI.No.63655/95, Postal Regn.No.TN/CH/(C)/193/24-26 WPP.No.TN/PMG(CCR)/WPP-217/24-26

## Echo of His Call

**యూట్యూబ్**

దయచేసి సబ్‌స్క్రైబ్ చేయుము

మీకు సమయము దొరికినప్పుడు మా ప్రతిధ్వనించుపిలుపు యూట్యూబ్ చానల్‌ను చూచి సబ్‌స్క్రైబ్ చేయుము.

కృతజ్ఞతలు

- సంపాదకుడు.

## OUR BANK DETAILS:

### *1. Bank : State Bank of India*

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **S. Sam Selva Raj** |
| A/C No. | : | **1023 2934 679** |
| IFSC | : | **SBIN 00 00 249** |
| SWIFT CODE | : | **SBI NIN BB 455** |

### *2. Bank : ICICI Bank*

| | | |
|---|---|---|
| Branch | : | **Anna Salai, Chennai-6** |
| Name | : | **Echo of His Call** |
| A/C No. | : | **6038 0502 2319** |
| IFSC | : | **ICIC 000 6038** |

### *3. Bank : State Bank of India*

**(This Account is for Tax Exemption for Indians only )**

| | | |
|---|---|---|
| Branch | : | **Triplicane, Chennai-5** |
| Name | : | **Echo of His Call Educational Trust** |
| A/C No. | : | **1023 2923 805** |
| IFSC | : | **SBIN 00 00 249** |

**Google Pay: 98410 71858**
**PayPal : SAM SELVA RAJ**

*****

**E.mail : sam@echoofhiscall.org**

# ప్రతిధ్వనించు పిలుపు

**16 భాషలలో మాసపత్రికలు, బైబిల్ కళాశాలలు, పోస్టల్‌కోర్సులు, సంఘస్థాపన, గ్రామ ఆంగ్ల ఉన్నత పాఠశాల, సువార్త ముద్రణాయంత్రము, క్రూసేడులు, సదస్సులు, సామాజికసేవలు మొదలగునవి.**

**సంవత్సరపుకాలపు చందా : రూ॥ 100/-** **జీవితకాలపు చందా : రూ॥ 2000/-**

ప్రతిధ్వనించు పిలుపు పలురకముల కార్యక్రమాలు మీవంటి దేవుని బిడ్డలు ధారాళముగా పంపిన విరాళములు మరియు స్వేచ్ఛ అర్పణలతో కొనసాగించబడుచున్నది. ప్రతిధ్వనించు పిలుపునకు మరియు దాని కార్యక్రమములకు ప్రభువు మిమ్మును నడిపించిన విధముగా మీరు సహాయము చేయవచ్చు. సువార్త అందని ప్రదేశములకు సువార్త అందించుటకు మరియు సంఘములను స్థాపించుటకు మేము మీ సహాయమును కోరుచున్నాము.

ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక క్రమంతప్పకుండా పొందుకోవాలంటే మాకు వ్రాయండి మీరు మీ చిరునామా, ఈ-మెయిల్ మార్చినప్పుడెల్లా పాత మరియు క్రొత్త చిరునామాలు మాకు తెలియజేయండి.

16 భాషలలోని ప్రతిధ్వనించు పిలుపు మాసపత్రిక మా వెబ్‌సైట్‌లలో కూడ అందుబాటులో ఉన్నది. మీరు అందులోనికి వెళ్ళి చదువగలరు మరియు డౌన్‌లోడ్ చేసుకొని చదివి ఆశీర్వాదము పొందగలరు.

మీ ఉత్తరములు, ప్రార్థనామనవులు మరియు మీ ఆర్థిక సహాయములు (మనియార్డర్స్, చెక్స్ లేక డిమాండ్ డ్రాఫ్ట్స్, నెఫ్ట్, పే పాల్ ( శ్యామ్ సెల్వ రాజ్, sam@echoofhiscall.org ) ఫోన్‌పే (98410 71858), గూగుల్‌పే (98410 71858), వెస్టరన్ యూనియన్, మనిగ్రామ్, మొదలగునవి) దయచేసి ప్రతిధ్వనించుపిలుపు అను క్రింది చిరునామాకు పంపించగలరు.

దయచేసి మీ ల్యాండ్‌ఫోన్ / సెల్‌ఫోన్ సంఖ్యలను మరియు ఈ-మెయిల్ చిరునామాలను నవీకరణ కొరకు పంపించుము.

Our address :

**ECHO OF HIS CALL**

10, MOHAMMED ABDULLAH 2ND STREET, CHEPAUK, CHENNAI - 600 005, INDIA
PH: (+91-44) 2852 8282, 2852 9293, 2854 7766/ Cell: (+91) 98410 71852, 95661 31858 / E.mails: sam@echoofhiscall.org / biblecor@yahoo.co.in
Websites: www.echoofhiscall.org / www.stpaulsmatriculation.org

**YOU CAN SEND YOUR DONATION ONLINE ALSO**

**Regd. with the RNI under No . 63655/95**
**Licenced to post without pre-payment**
**Postal Regn. No. TN/CH (C) /193/24-26**
**Licence No. WPP. No. TN/PMG (CCR)/WPP-217/24-26**
**Date of Publication: First week of every month**
**Date of Posting : 5th & 6th of every month Posted at "Egmore RMS Patrika Channel"**
on 7th JULY , 2025

**If un-delivered please return to:**
**ECHO OF HIS CALL (TELUGU)**
**P.O. Box No. 2957, Chepauk, Chennai - 600 005, INDIA.**
**Phone: (+ 91- 44) 2852 8282, 2852 9293, 2854 7766**

***JESUS LOVES YOU!***

**To**

*GOD BLESS YOU!*

Owned and published by **S. Sam Selva Raj** from New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005 and printed by **S. Sam Selva Raj** at **Echo of His Call Printers,** New No. 8 & 10, Old No.18 & 19, Mohammed Abdullah 2nd Street, Chepauk, Chennai-600 005. Editor: **S. Sam Selva Raj.**